# మావోయిస్టులు మనుగడ
# కోసమే దుశ్చర్య

- ❑ ఎస్పీ రోహిత్ రాజు వెల్లడి
- ❑ మందు పాత్ర ఘటనలో కుడికాలు కోల్పోయిన కుంజం పాండే





**కొత్తగూడెం మార్చి 9 నవభూమి ప్రతినిధి:** మావోయిస్టు నాయకులు తమ ఉనికిని చాటుకునేందుకే దుశ్చర్యలకు పాల్పడుతున్నారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అమాయక ఆదివాసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ఆదివాసీ ప్రజలు తమ జీవనం సాగించడానికి నిత్యం సంచరించే ప్రదేశాలలో మందు పాత్రలు అమర్చుతూ వారు ప్రాణాలు కోల్పోయే విధంగా మూర్కపు చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. మూడు రోజుల క్రితం చత్తీస్గఢ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా, ఉసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన కుంజం పాండే తన సోదరితో కలిసి ఉట్లపల్లి అటవీ ప్రాంతంలో కట్టెల కోసం వెళ్లి తిరిగి వస్తుండగా మావోయిస్టులు అమర్చిన మందు పాత్ర పేలి తీవ్ర గాయాల పాలై తన కుడి కాలును కోల్పోయింది. సంఘటన జరిగిన వెంటనే సమాచారం తెలుసుకున్న చర్ల పోలీసులు భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి ఆమెకు వైద్యం అందించారు. అమాయకపు ఆదివాసీ ప్రజల పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్న మావోయిస్టుల తీరును ఎస్పీ తీవ్రంగా ఖండించారు. ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి ఇలాంటి అకృత్యాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ కృషి చేస్తుంటే, మావోయిస్టులు అభివృద్ధి నిరోధకులుగా మారి అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే విధంగా చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.


# సిపిఐకి ఎమ్మెల్సీ సీటు

- ❑ సాధించిన రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కూనంనేని

**కొత్తగూడెం మార్చి 9 నవభూమి ప్రతినిధి:** సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కాంగ్రెస్ మిత్రపక్షంగా తన పార్టీ కి ఎమ్మెల్సీ సీటు సాధించడంలో విజయం సాధించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల్లో నాలుగింటిలో అధికార పక్షం కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే బలం ఉంది. ఇందులో ఒక స్థానం తమకు కేటాయించాలని అసెంబ్లీ ఎన్నికలకు ముందే పొత్తుల్లో భాగంగా సిపిఐ పార్టీ కాంగ్రెస్ నుండి వాగ్దానం తీసుకుంది. అయితే కాంగ్రెస్ లో ఆశావాహులు పెరిగిపోవడంతో ఈసారి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ సీటు కేటాయింపు కష్టమేమోనని వార్తలు వెలువడ్డాయి. వాటిని తోసిపుచ్చి కాంగ్రెస్ అధిష్టానం ఆదివారం ప్రకటించిన ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితాలో ఒక స్థానం సిపిఐ కి కేటాయిస్తున్నట్టు పేర్కొంది. దీంతో కూనంనేని సాంబశివరావు పార్టీకి సీటు సాధించడంలో విజయం సాధించారు. సిపిఐ కి సీటు దక్కకపోవచ్చు అని ఆదివారం కూడా పెద్ద ఎత్తున చర్చ కొనసాగింది. గవర్నర్ కోటాలో సిపిఐ కి సీట్ ఇస్తారని వినపడింది. అయితే వీటన్నిటిని కాదని కాంగ్రెస్ అధిష్టానం ముందుగా ఇచ్చిన మాట ప్రకారం సిపిఐ కి ఒక సీటు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో సిపిఐ శ్రేణుల్లో హర్షం వ్యక్తం అవుతుంది. తమకు ఒక సీటు కేటాయించాలని ఇటీవల రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు సిపిఎస్ సీనియర్ నేత చాడ వెంకటరెడ్డి, పశ్య పద్మ తదితరులు సీఎంను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ సిపిఐ పార్టీకి సిటీ కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. కొంతకాలం క్రితం సిపిఐని పక్కన పెడతారని మిత్రపక్షంగా కొనసాగదని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరి దారి వాళ్లదేనని జిల్లాలో ఒక వర్గం పెద్ద ఎత్తున ప్రచారం కొనసాగించింది. ఇదంతా ఉత్తుత్తి ప్రచారమేనని ఎమ్మెల్సీ సీటు కేటాయింపుతో తేలిపోయింది.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా సిపిఐ, కాంగ్రెస్ పొత్తు కొనసాగే అవకాశాలు ఉన్నాయి స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఏది ఏమైనా పార్టీ కి ఎమ్మెల్సీ సీటు సాధించడం లో కూనంనేని విజయం సాధించారు. ఈ సీటు పార్టీ సీనియర్ నేత చాడ వెంకటరెడ్డికి దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది



నవభూమి

జిల్లా అనుబంధం

10 మార్చి ,2025 సోమవారం పేజీలు:7

www.epaper.navabhoomi.in


## జిల్లా కోర్టులో వెయిటింగ్ హాల్స్ ప్రారంభించిన
# హైకోర్టు న్యాయమూర్తి నందా సూరేపల్లి

**కొత్తగూడెం మార్చి 9 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి నందా సూరేపల్లి ఆదివారం నూతనంగా నిర్మించిన వెయిటింగ్ హాల్స్ ను ప్రారంభించారు. కోర్టుకు విచారణ నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సౌకర్యాలను అందించడానికి, న్యాయ సేవలకు మరింత వృద్ధి కలిగించేందుకు ఈ హాల్స్ ఎంతో ఉపయోగకరమని ఆమె అన్నారు. కోర్టు పనులు పూర్తి అయ్యేంతవరకు కాక్షిదారులకు, న్యాయవాదులకు విశ్రాంతి కోసం వీటిని ఏర్పాటు చేయడం గొప్ప ముందడుగుగా అభివర్ణించారు.





ఈ సందర్భంగా జస్టిస్ నందా సూరేపల్లి మాట్లాడుతూ న్యాయ సేవలు ప్రజలకు మరింత చేరువ కావడానికి మౌలిక సదుపాయాల అభివృద్ధి ఎంతో అవసరం. న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రభుత్వ న్యాయసేవల సంస్థల భాగస్వామ్యం ఎంతో ప్రాముఖ్యం కలిగి ఉంది. న్యాయ సేవలను అందుబాటులోకి తేవడంలో, లీగల్ అవేర్నెస్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఆర్బిట్రేషన్, మీడియేషన్, కన్సిలియేషన్ కేంద్రాల ఏర్పాట్ల వల్ల న్యాయ వ్యవస్థపై భారం తగ్గి, కేసుల విచారణ వేగంగా జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. న్యాయపరమైన వివాదాలను కోర్టు వెలుపల పరిష్కరించేందుకు ఈ విధానాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని, ప్రజలు వీటిని ఎక్కువగా



వినియోగించుకోవాలని సూచించారు.

కాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు పరిధిలోని న్యాయస్థానాల్లో కేసుల విచారణకు వచ్చే పౌరులు, న్యాయవాదులకు సౌకర్యంగా ఉండే విధంగా ఈ వెయిటింగ్ హాల్స్ నిర్మించారని, న్యాయ సేవల విస్తరణలో ఇదొక ముఖ్యమైన అభివృద్ధి కృషిగా భావించవచ్చని పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జి. భానుమతి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కే. సాయి శ్రీ, భద్రాచలం జూనియర్ సివిల్ జడ్జి శివ నాయక్, మణుగూరు జూనియర్ సివిల్ జడ్జి కె. సూరి రెడ్డి, దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జి డాక్టర్ బి. భవాని తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ నేతృత్వంలోని న్యాయవాదుల బృందం హైకోర్టు న్యాయమూర్తి నందా సూరేపల్లిని ఘనంగా సత్కరించారు. న్యాయ సేవల్లో మార్పులు తీసుకురావడం, మౌలిక సదుపాయాల పెంపు, ప్రజలకు మెరుగైన న్యాయ సేవలను అందించడానికి తీసుకుంటున్న చర్యలను కొనియాడారు. ఇందులో



భాగంగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవల సంస్థ ఆధ్వర్యంలో లీగల్ అవేర్నెస్ కార్యక్రమాలు, లీగల్ ఎయిడ్ సర్వీసెస్, పేద ప్రజలకు, మహిళలకు, అవసరమైనవారికి ఉచిత న్యాయ సహాయ కార్యక్రమాలపై చర్చించారు. న్యాయ సేవలు అందరికీ సమానంగా అందాలని, ప్రజలు తమ హక్కులను తెలుసుకుని వాటిని సాధించేందుకు న్యాయ పరమైన మార్గాలను సద్వినియోగం చేసుకోవాలని హైకోర్టు న్యాయమూర్తి సూచించారు. అంతేకాక, జిల్లా న్యాయ శాఖ సిబ్బంది కూడా హైకోర్టు న్యాయమూర్తి నందా సూరేపల్లిని సన్మానించి, న్యాయ వ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులకు మద్దతుగా అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎంఎస్ఆర్ రవిచంద్ర, కార్యవర్గ సభ్యులు దూదిపాల రవికుమార్, మహమ్మద్ సాదిక్ పాషా, ఎస్. ప్రవీణ్ కుమార్, మహిళా ప్రతినిధి నల్లమల ప్రతిభ, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు, జిల్లా కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మోహన్ దాస్, జిల్లా న్యాయశాఖ సిబ్బంది అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, దీకొండ రవికుమార్, లగడపాటి సురేష్, మీనా కుమారి, ప్రమీల కృష్ణకుమారి, మల్లికార్జున్ సత్యనారాయణ ఎస్. రామకృష్ణ, సిద్ధార్థ, జిల్లా కోర్టు సిస్టం ఆఫీసర్ నరేష్, కోర్టు సిబ్బంది, న్యాయవాద గుమస్తాలు పాల్గొన్నారు

## జై శ్రీమన్నారాయణకి ఘనంగా పంచా అమృతాభిషేకం



**పాల్వంచ టౌన్ మార్చి 9 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ పట్టణంలో వెలిసియున్న జై శ్రీమన్నారాయణ రామాలయ భజన మందిరములో ఆదివారం పునర్వసు నక్షత్ర స్వామివారి, అమ్మవారికి, మూలమూర్తులకు పంచ అమృతాలతో అభిషేకం అర్చకులు వంశీకృష్ణ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎన్. రజినీ కుమారి ఆలయ మాజీ ధర్మకర్త చలవాది ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ఆదివాసీ ప్రాంతాల్లోకి నీరు ఇవ్వాలి



**గుండాల మార్చి 9 నవభూమి:** ఆదివాసి సంక్షేమ పరిషత్ ఏర్పాటు చేసిన విలేకరులతో సమావేశం ఆదివాసీ సంక్షేమ పరిషత్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు విసి దొర మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్టు నిర్మాణం వలన పినపాక, కొత్తగూడెం, ఇల్లందు, భద్రాచలం నియోజకవర్గ ప్రజలు ఎంతో ఆశపడ్డారు. కానీ వారి ఆశలను నిర్వీర్యం చేస్తూ ఏజెన్సీ ప్రాంతానికి చుక్క నీరు కూడా ఇవ్వకుండా తెలంగాణ పాలక ప్రభుత్వం ఈ ప్రాంత నీళ్ళను తరలిస్తూ ఖమ్మం లోని పొంగులేటి భూములకు, సత్తుపల్లి లోని తుమ్మల భూములకు, మధిర లోని భట్టి భూములకు నీళ్ళను తరలిస్తున్నారు తప్ప మా ఆదివాసి ప్రాంత భూములకు కాదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత హక్కుల ను కాపాడవలసిన ఇల్లందు పినపాక భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యేలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఆదివాసుల రక్షణ మాట్లాడకపోగా ప్రభుత్వానికి వత్తాసు పలికే విధంగా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. కాలువలు తవ్వినా భూమి మనది.... కాని ఒక్క బొట్టు నీటి చుక్క ముట్టలేని మన జిల్లా ప్రజల పరిస్థితి..... ఇవాళ మంత్రుల ఇలాకాలు అయిన ఖమ్మం. సత్తుపల్లి. మధిర. లకు తరలించడం మన జిల్లా రైతంగాన్ని విస్మరించినట్లే.... జిల్లా లొ నలుగురు ఆదివాసీ ఎమ్మెల్యేలు లు ఉండి ఒక్క బొట్టు నీటి చుక్క వారి నియోజక వర్గాలకు తరలించకపోవడం పెత్తందారి వ్యస్థకు తల ఒగ్గిన రీతి కనిపిస్తుంది.... కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సంబశివారావు గారు మా జిల్లా కి సీత రామ నీళ్లు ఇవ్వాలి అని మంత్రుల ముందు ఎంతో నిబ్బరంగా డిమాండ్ చేసిన మనఆదివాసీ ఎమ్మెల్యేలు స్పందించకపోవడం మన అణిచివేతకు పునాదులు బలపడ్డట్టే అని ఆవేదన వ్యక్తం చేశారు. సీత రాములు కుడా మా భద్రాద్రి జిల్లా వాస్తవ్యులే కాని వారి పేరుమీద ప్రాజెక్టు కట్టి మా గోంతే ఎండగొట్టటం ఇది సహించిదే లేదుఅని అన్నాడు. మన జిల్లా రైతులందరి నీళ్లు అందె వరకు అన్నదాత శుఖీభవ పాదయాత్ర జిల్లా వ్యాప్తంగా చేస్తాం.... జిల్లా కార్యాలలు ముట్టడిస్తాం అని హెచ్చరించారు

## నేడు ప్రజావాణి



**కొత్తగూడెం మార్చు 9 నవభూమి ప్రతినిధి:** సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు.ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# పెద్దమ్మ తల్లిని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు



**పాల్వంచ టౌన్ మార్చి 9 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో ఆదివారం అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుం డే కాక ఇతర జిల్లాల నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అదేవిధంగా దేవాలయ ఆవరణలో శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారికి అభిషేకము లు నిర్వహించారు. మరియు అన్నప్రా శనలు వాహన పూజలు తలనీలాలు అమ్మవారికి ఒడి బియ్యం చీరలు కనుములు తదితర మొక్కులను చెల్లించుకుని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన



కార్యనిర్వహణాధికారి ఎన్ రజనీకుమారి సిబ్బంది పర్యవేక్షించారు.

**పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి సూరేపల్లి నందా**

శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) ఆదివారం ఉదయం తెలంగాణ హైకోర్టు జడ్జి సూరేపల్లి నందా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వేద పండితులు, అర్చకులు ఆశీర్వచనాలతోపాటు అమ్మవారి శేష వస్త్రం, ప్రసాదం అందజేశారు.

**నేడు పెద్దమ్మ గుడి ఆలయంలో కానుకల హుండీ లెక్కింపు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశ్వాపురం - జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి) లో శ్రీ అమ్మవారికి మార్చి 10-03-20 24 నుండి మార్చి 9 -03-2025 వరకు భక్తులు మొక్కుబడిగా సమర్పించిన కానుకల హుండీ లెక్కింపు సోమవారం ఉదయం 8 గంటల నుండి దేవాలయం ఆవరణములో హుండీ విప్పి లెక్కింపు చేయనున్నట్లు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజినీ కుమారి తెలిపారు





# ప్రసన్న వెంకటేశ్వర స్వామి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ

- భక్తుల కోలాహలం నడుమ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం
- శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో
- మహా అన్నదానంలో వేలాదిగా భక్తులు



**సత్తుపల్లి, నవభూమి, మార్చి 9 :** సత్తుపల్లి పట్టణ పరిధిలోని ద్వారకాపురి కాలనీ ఏడవ లైన్లో నూతనంగా నిర్మితమైన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల కోలాహలం నడుమ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా జరిగాయి.ఫాల్గుణ మాస శుద్ధ పాడ్యమి నుండి ఫాల్గుణ శుద్ధ దశమి వరకు నూతన ఆలయ, శిఖర, శిలా విగ్రహ, ఉత్సవ విగ్రహ, దారు ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవాలకు నావాహ్నానిక పంచకుండాత్మకంగా శ్రీ పంచరాత్ర దివ్య ఆగమొక్తముగా పూజా క్రతువులు నిర్వహించారు. ఆదివారం ఉదయం 10 -53 నిమిషాలకు పునర్వసు నక్షత్రయుక్త వృషభ లగ్న పుష్కరాంశం నందు విగ్రహ ప్రాణ ప్రతిష్ట, నయనోన్మీలనము, మహా కుంభాభిషేకం, ప్రథమారాధన , దృష్టికంభ బ లి, ప్రధమ దర్శనం, ప్రధమ అర్చనం, శాంతి కళ్యాణం, అర్చక ఆచార్య రుత్విక్ సన్మానం, కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆశీర్వచనం చేశారు. అనంతరం మహా అన్న సమారాధన ప్రారంభించారు. సాయంత్రం నాలుగు గంటలకు స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరిపారు. 2002 సంవత్సరం విజయదశమి రోజున రాగాల చంద్రారెడ్డి, సత్యవతి దంపతులకు శ్రీ వెంకటేశ్వర స్వామి కలలో కనిపించి ఆలయ నిర్మాణం జరిపించాలని ఆజ్ఞాపించారని ఆలయ నిర్మాణ కమిటీ తెలిపింది. అప్పుడే ఆలయ నిర్మాణానికి సంకల్పం చేసుకొని మంగళగిరి నుంచి ఐదు అడుగుల స్వామి వారి విగ్రహాన్ని తీసుకొని వచ్చి తాత్కాలిక ఆవాసనం ఏర్పాటు చేసి విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగిందని, ఇప్పుడు పూర్తిస్థాయిలో గుడి నిర్మాణం జరిపి శ్రీ పంచరాత్ర దివ్య ఆగమొక్తముగా పూజా కార్యక్రమాలు, హెూమాలు, యజ్ఞ,యాగాలు నిర్వహించారు. అన్న సమారాధన కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు డాక్టర్









మట్టా దయానంద్ విజయకుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, ఆలయ నిర్మాణ కర్త ద్రోణంరాజు వెంకట సుబ్రహ్మణ్య మల్లికార్జున శర్మ, నాగమణి, స్థల దాత, ఆలయ వ్యవస్థాపకులు రాగాల చంద్రారెడ్డి, సత్యవతి, ట్రస్ట్ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్, ప్రతిష్ట నిర్వహణ కమిటీ చైర్మన్ వందనపు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వరరావు, తోట కిరణ్, కొర్ర బాలాజీ, రాగాల రమేష్ రెడ్డి గాదే నాగు, వంగరి పద్మారావు, వంగరి రాజేష్, తదితరులు కార్యక్రమాన్ని నిర్వహణ ఏర్పాట్లు పరివేక్షించారు.

# మెడికల్ షాపు ప్రారంభోత్సవానికి విచ్చేసిన, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**కొత్తగూడెం మార్చి 9 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి జిల్లా కొత్తగూడెం పట్టణంలోని పెద్ద బజార్ రోడ్డులో డాక్టర్ కొల్లిశెట్టి నరేష్ సోదరుడు సురేష్ నూతనంగా ఏర్పాటు చేసిన ఏ1 మెడికల్ షాపు ప్రారంభోత్సవానికి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన మందులు విక్రయిస్తూ, సేవాధృక్పథంతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని, వినియోగదారులను చిరు నవ్వుతో పలకరిస్తూ వారి అభిమానాన్ని చూరగొనాలన్నారు. మెడికల్ షాపు యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. మెడికల్ షాపు యాజమాన్యం శాలువాతో సన్మానించి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమములో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుందర్లాల్, రమణ, డాక్టర్ రమేష్ బంధు మిత్రులు పాల్గొన్నారు

# మా ప్రాంతానికి కూడా నీళ్లు ఇవ్వండి

### బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోళన





**అన్నపురెడ్డిపల్లి మార్చి 9 నవభూమి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్మించిన సీతారామ ప్రాజెక్టు కొంత మేరకు పూర్తి అయ్యింది. అయితే ఈ నెల 2, 3 తేదీలలో పంప్ హౌజ్ ద్వారా నీళ్లు విడుదల చేశారు. అయితే ప్రధాన కాల్వ ద్వారా నీళ్లు వైరా రిజర్వాయర్ కి పంపిస్తున్నారని అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని బి ఆర్ ఎస్ పార్టీ అధ్వర్యంలో రైతులు తమ భూములు కొల్పోయమని, కానీ తమకు నీళ్లు మా ప్రాంతానికి అందటలేదని ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు వేముల హరీష్, మాజీ ఎంపీపీ మామిల్లపల్లి రామారావు, వద్ది వెంకటేష్, అవినాష్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు, మండల పరిధిలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కోటి ఆశలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత ప్రజల ఆశలు అడియాసలయ్యాయి

**వికారాబాద్ మార్చి 9 (నవభూమి) ప్రతినిధి–** కోటి ఆశలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని తరువాత ప్రజల ఆశలు అయ్యాయి సామాన్య ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారని భారత్ బచావో నాయకుడు గాదె ఈ న్నయ్య పేర్కొన్నారు

# దివ్యాంగులు యూడిఐడి కోసం దరఖాస్తు చేసుకోండి

### ■ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా

**పాల్వంచ మార్చి 9 నవభూమి ప్రతినిధి:** దివ్యాంగులకు ఉద్యోగ ఉపాధి, విద్య, పెన్షన్లు పొందేందుకు దేశవ్యాప్తంగా ప్రయోజనం చేకూరే విధంగా రూపొందించిన యూనిక్ డిసేబిలిటీ ఐడెంటిటి కార్డు (యూడిఐడి) పొందేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్డు దేశవ్యాప్తంగా ఉపయోగపడుతుందని, మార్చి 2025 నుండి 21 రకాల అంగవైకల్యాలకు సంబంధించి యూడిఐడి పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇంతకు ముందు సదరం క్యాంపుల ద్వారా 7రకాల అంగవైకల్యాలకు మాత్రమే సర్టిఫికెట్లు జారీ చేయబడేవని, ఇకనుండి సదరం బదులు యూడిఐడి పోర్టల్ లో లబ్దిదారులు స్వయంగా గానీ, లేదా మీ సేవ కేంద్రాల ద్వారా గానీ వారి పూర్తి వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు యూడిఐడి కార్డులు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా దివ్యాంగుల చిరునామాకు పంపిస్తారన్నారు. లేదా ఆన్‌లైన్‌లో కూడా డౌన్లోడ్ చేసుకోవచ్చని, ఇప్పటికే సదరం సర్టిఫికేట్ కలిగి ఉన్న దివ్యాంగులు తెలంగాణ రాష్ట్రంలో పెన్షన్, ఇతర ప్రయోజనాలను



రాష్ట్రంలో యధావిధిగా పొందగలుగుతారని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే యూడిఐడి కార్డు తప్పనిసరని అన్నారు. మార్చి 1, 2025 నుండి కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు తాము గతంలో పొందిన సదరం సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డు, సంతకంతో యూడిఐడి పోర్టల్ www.swavlambancard.gov.in నందు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇకపై సదరం సర్టిఫికేట్ జారీ చేయబోరని, తాత్కాలిక అంగ వైకల్యము ఉన్న దివ్యాంగులు తమ సదరం సర్టిఫికెట్ రెన్యువల్ చేసుకునేటప్పుడు ఖచ్చితంగా యూడిఐడి పోర్టల్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇట్టి విషయాన్ని దివ్యాంగులు గమనించాలని సూచించారు. ఇతర వివరాలకు 8520860785 సంప్రదించాలని కోరారు.

# ప్రజా పోరాటాల పెద్దన్న రవన్న

### ■ సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రవన్న వర్ధంతి సభలో వక్తలు



**ఖమ్మం నవభూమి మార్చి 9:** దేశంలో ప్రజల్ని మనవు మార్కెట్ అనే కవల పిల్లలు కలిసి దోపిడి గురి చేస్తున్నాయని ఈ దోపిడి పీడనల కు వ్యతిరేకంగా అశేషప్రజానికం పెద్ద ఎత్తున సమరశీల పోరాటాలకు పూనుకోవాలని విద్యా పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా నాయకులు రమేష్ పట్నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రవన్న తొమ్మిదవ వర్ధంతి సభలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రజలను సంక్షేమ పథకాలకు అలవర్చి దేశ సంపదను లూటీ చేసేందుకు కార్పొరేట్ శక్తులకు పాలకులు సేవ చేస్తున్నారని. పేదలను మరింత హీనంగా మారుస్తూ సోమరిపోతులుగా చూస్తున్నారని ఆయన అన్నారు. నిజ వేతనాలు తగ్గిపోయి ధరలు మండుతూన అనేక కోట్లాదిమంది కుటుంబాలు పేదరికంలో మారిపోతుంటే మరోపక్క కార్పొరేట్ వర్గాల శత కోటీశ్వర్ల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని అన్నారు. ప్రజలకు కనీసం సౌకర్యాల కల్పన కూడా చేయటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా, వైద్యం విద్యుత్తు, సాగునీరు, తాగునీరు సేవా రంగము సంక్షేమ పథకాలు ఇవన్నీ ప్రజలకు అందించాల్సిన బాధ్యత పాలకవర్గాలపై ఉందని ఆయన అన్నారు. అనంతరం ప్రముఖ సంపాదకులు సతీష్ చందర్ మాట్లాడుతూ సమాజంలో అన్ని రంగాలను పెట్టుబడిదారీ వ్యవస్థ నియంత్రిస్తుందన్నారు. దేశంలో పెట్టుబడిదారీ విధాన అభివృద్ధి చెందుతున్న ఈ క్రమంలో పెట్టుబడి మనువాదానికి జతకుదిరి మనవాద పాసిజం దేశంలో దూకుడుగా దూసుకొస్తుందన్నారు. మతం పేరిట అగ్ని రాజెస్తుందన్నారు. మతోన్మాదం జడలు విప్పి దేశ ప్రజలను కాల్చుకు తింటుందని దీనిని ప్రశ్నించేవారు లేకుండా చేస్తున్నారని ఆయన అన్నారు. మనువాద చాందస భావాలకు వ్యతిరేకంగా సమిష్టి సమైక్య జీవనం కోసం రైతు కూలీలు ఉద్యమించాలని ఆయన కోరారు. సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ నాయకుడు కేజీ రామచందర్ మాట్లాడుతూ రవన్న అతివాద, అవకాశవాదలకు వ్యతిరేకంగా అంతర్గత పోరటం జరిపి సరైన ప్రజాపంథా కోసం విప్లవోద్యమాన్ని సరైన దిశలో నడిపేందుకు అవసరమైన ఆంతరంగిక పోరాటాన్ని నడిపారని అన్నారు. రవన్న దృఢంగా ఈ పోరాటంలో నిలబడటం వల్లనే ప్రజా పందా మార్గం నిలబడిందని రాష్ట్రంలో మెజారిటీ ఉద్యమాన్ని రవన్న కాపాడుకొని నిలబెట్టుకోవడమే కాకుండా ఆ ఉద్యమాన్ని సంఘటితం చేసుకుంటూ రాష్ట్రంలో ప్రజాపంథాకు రాజకీయ సైదాంతిక నిర్మాణ గుర్తింపు తెచ్చారని అన్నారు. నిర్మాణ దక్షిత గల అంకితభావం నమ్మిన రాజకీయ విశ్వాసాలను అమలు చేసిన గొప్ప విప్లవకాడని ఆయన అన్నారు. మారిన సమాజ స్థితిని అర్థం చేసుకొని బోధించేవారని ఆయన గుర్తు చేశారు. ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్లడం కోసం ప్రజాపందా కృషి చేస్తుందని అన్నారు. మనువాదం మతోన్మాద పాసిస్తూ అత్యంత ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో కష్టజీవులు ప్రజలు సమైక్యవయంగా బలమైన ఉద్యమాన్ని నిర్మించటమే కామ్రేడ్ రవి అన్నకు వారి ఆశ సాధనకు సరైన నిజమైన దారిలో మనువాద పాసింజర్ని ఓడించడమే ఏకైక మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కెచ్చల రంగయ్య,గుర్రం అచ్చయ్యలు అధ్యక్షత వహించగా నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే రమా, గోకినపల్లి వెంకటేశ్వర్లు, చంద్ర అరుణ, నాయకులు ముద్ద బిక్షం రవన్న ట్రస్ట్ కార్యదర్శి పుసులూరి నరేందర్ ప్రసంగించారు. సభ ప్రారంభానికి ముందు వందలాదిమంది పార్టీ కార్యకర్తలు. పెవిలియన్ గ్రౌండ్ నుండి వైరా రోడ్ మీదిగా ఇల్లందు క్రాస్ రోడ్ నుండి ఎన్ ఎస్ టి రోడ్డు మీదుగా రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం అమరవీరుల స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి రవన్న ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు. కళాకారుల ఆటపాట సబిక్కులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు చిన్న చంద్రన్న, హన్మేశ్, ఎస్ ఎల్ పద్మ, ఆవుల వెంకటేశ్వర్లు, సివైపుల్లయ్య జి రామయ్య, మనోహర్ రాజు, కల్పన, ఆవుల అశోక్, బ%శీ%దెల. వెంకన్న కే అర్జున్ రావు, మలిదు నాగేశ్వరరావు, ఝాన్సీ శిరోమణి మంగతాయి, కమ్మ కోమటి నాగేశ్వరరావు, కొల్లేటి నాగేశ్వరరావు,ఆర్ శివలింగం లాల్మియా, కే శ్రీను, ఆజాద్, గంట శ్రీను, లలిత, శోభ, వెంకటేష్, రాకేష్, కే శ్రీను, తదితరులు పాల్గొన్నారు.





# సత్యనారాయణపురంలో వైద్య శిబిరం



**ఎర్రుపాలెం,నవభూమి,మార్చి 9 :** మండల పరిధిలోని సత్యనారాయణ పురం గ్రామంలో శ్రీ కోదండ రామస్వామి ఆలయ ప్రతిష్టా కార్యక్రమం సందర్భంగా బనిగండ్లపాడు పిహెచ్సి వైద్యులు డాక్టర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటుచేశారు.గ్రామస్తు లకు,భక్తులకు బిపి,షుగర్ టెస్టులు నిర్వ హించారు.వివిధ వ్యాధులకు ఉచితంగా మందులను అందించారు.ఈ కార్యక్రమం లో బనిగండ్లపాడు పిహెచ్సి సిబ్బంది, ఏఎన్ఎం నాగమణి,ఆశాలు సంధ్యారాణి, మల్లీశ్వరి,వీరమ్మతదితరులుపాల్గొన్నారు.

# ఘనంగా సిద్దేల జన్మదిన వేడుకలు





**మణుగూరు మార్చి 9 నవభూమి ప్రతినిధి:** హైదరాబాదు హైమత్ నగర్ మినర్వా హొటల్లో మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దేల తిరుమలరావు జన్మదిన వేడుకకు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి మాదిగ, జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతకోటి కరణ్, బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, లంజపల్లి రాంప్రసాద్, లంజపల్లి రవీందర్, సాయి కృష్ణ, వెల్ఫేర్ ఆఫీసర్ ఇంద్ర కిరణ్, రవికాంత్, హరీష్ మాదిగ, జేఏసీ నాయకులు

# సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**చేగుంట (మార్చ్ 10 నవభూమి):** చేగుంట మండలం జేత్రం తండ గ్రామ పరిధిలోని రేద్య తండ హనుమంతు తండ నూతన దేవాలయంలో శ్రీశ్రీశ్రీ మెరామ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ యొక్క విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరైన దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, అనంతరం స్వామి వారి ప్రత్యేక పూజ కార్యక్రమాలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మాసాయిపేట్ శ్రీనివాస్, ఓబీసీ సెల్ ఆంజనేయులు, ఎస్సీ సెల్ స్టాలిన్ నర్సింలు, ఎస్టీ సెల్ ఫకీర్ నాయక్, ట్రెజరర్ బాల్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్, సాయికుమార్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ కులు మోహన్ నాయక్, సోలిపేట ప్రసాద్ రెడ్డి, భాబ్య నాయక్, రతన్ నాయక్ వాసు నాయక్ రాజేందర్ నాయక్ తండ

# మహిళా న్యాయమూర్తులకు దక్కిన గౌరవం

## ■ నేడు అంతర్జాతీయ మహిళా న్యాయమూర్తుల దినోత్సవం



అంతర్జాతీయ మహిళా న్యాయమూర్తుల దినోత్సవం, మహిళా న్యాయమూర్తులను గౌరవించే ఒక ఉత్సవం. అన్ని రంగాలలో మహిళలు, పురుషులతో పోటీ పడుతున్నప్పటికీ నిర్ణయం తీసుకునే విషయంలో మాత్రం వారి స్థానం కొంచం వెనకబడే ఉంది. మిగతా రంగాలలో పోల్చితే, న్యాయ వ్యవస్థలో వారి ప్రాతినిధ్యం బాగా తక్కువ. న్యాయవ్యవస్థలు మంచి తీర్పులు ఇవ్వడంలో, పౌరుల సమస్యలు తీర్చడంలో, వాళ్ళకు అందుబాటులో ఉండటంలో మహిళా న్యాయమూర్తుల ప్రాతినిధ్యం కీలకంగా ఉంటుంది. ఏళ్ల నుంచి ఏ సమాజంలో అయితే వాళ్ళు తక్కువగా భావించ బడ్డారో, అదే సమాజంలో న్యాయమూర్తులుగా ఉండటం అనేది మహిళా సాధికారతకు, పారదర్శకతకు, ఇతర మహిళలకు జీవితంలో ముందుకు పోయే ధైర్యాన్ని ఇస్తుంది. అందుచేత, 2021లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అంతర్జాతీయ మహిళా న్యాయమూర్తుల దినోత్సవాన్ని ఆమోదించింది. దీన్ని ప్రతీ సంవత్సరం మార్చి 10న ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మహిళా న్యాయమూర్తులను అభినందిస్తూ జరపబడుతుంది. ఈ దినోత్సవం, న్యాయవ్యవస్థలో ఉన్న మహిళల యొక్క ప్రధాన్యతకి, సమానత్వానికి, కృషికి, విజయాలకు దక్కే ఒక పెద్ద గౌరవం.

**భారతదేశపు తొలి మహిళా న్యాయమూర్తి**

భారతదేశంలో మహిళా న్యాయమూర్తుల మార్గదర్శకురాలిగా నిలిచిన అన్నా చాందీ మొట్ట మొదటి మహిళా న్యాయమూర్తిగా గుర్తింపు పొందారు. 1937లో, ఆమె భారతదేశపు తొలి మహిళా న్యాయమూర్తిగా ట్రావన్కోర్ ఉన్నత న్యాయస్థానంలో నియమితులు అయ్యారు. 1959 లో, కేరళ ఉన్నత న్యాయస్థానంలో తొలి మహిళా న్యాయమూర్తిగా నియమితులు అయ్యారు. అంతే కాదు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత న్యాయస్థాన మహిళా న్యాయమూర్తిగా ఉన్న వాళ్ళలో రెండవ మహిళగా నిలిచారు. అన్నా చాందీ సమానత్వం కోసం పోరాడటమే కాకుండా, మహిళా హక్కులు, కుటుంబ చట్టాలు, న్యాయవ్యవస్థలో లింగ వివక్ష తొలగింపు కోసం ఆమె ఎంతో కృషి చేసి న్యాయవ్యవస్థలో తరువాతి మహిళా న్యాయవాదులకు, న్యాయమూర్తులకు ఆమె ఆదర్శంగా నిలిచారు. 1989లో, ఫాతిమా బివి భారతదేశపు తొలి మహిళా న్యాయమూర్తిగా భారతదేశ అత్యున్నత నాయస్థానంలో నియమితులు అయ్యారు. లీల సేథ్, పదమూడు సంవత్సరాలు హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన తర్వాత, 1991లో అత్యున్నత న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తి పదవిని అధిరోహించిన మొదటి మహిళగా మరో చారిత్రాత్మక ఘనతను సాధించారు.

**న్యాయవ్యవస్థలో మహిళల ప్రాముఖ్యత**

ప్రపంచంలో చాలా మంది మహిళా న్యాయమూర్తులు ఎన్నో క్లిష్టమైన కేసులను సమర్ధవంతంగా పరిష్కరించారు. న్యాయ నిర్ణయాలు తీసుకోవడంలో వారి ప్రతిభ పురుషులకంటే తక్కువగా ఏమి లేదు. లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడటంలో, కుటుంబ చట్టాలు, గృహ హింస, మానవ హక్కుల కేసుల్లో న్యాయాన్ని మెరుగు పరిచే దిశగా వారు చేసిన కృషి చూస్తే మహిళా న్యాయమూర్తుల సామర్థ్యం ఏమిటి అన్నది అర్ధం అవుతుంది. చరిత్రలో ప్రఖ్యాత మహిళా న్యాయమూర్తులు జస్టిస్ రూత్ బేడర్ గిన్స్‌బర్గ్ (అమెరికా) – లింగ సమానత్వం కోసం పోరాడిన అగ్రగామి న్యాయమూర్తి, జస్టిస్ ఫాతిమా బీవి (భారతదేశం) – భారత సుప్రీంకోర్టులో నియమితమైన తొలి మహిళా న్యాయమూర్తి, జస్టిస్ అన్నా చాందీ (భారతదేశం) – భారత దేశ మొదటి మహిళా న్యాయమూర్తి, సమానత్వం, కుటుంబ చట్టాలు, మరియు న్యాయవ్యవస్థలో లింగ వివక్ష తొలగింపు కోసం ఆమె ఎంతో కృషి చేశారు, మరియు జస్టిస్ లీలా సేథ్ (భరతదేశం) – తండ్రి ఆస్తిలో కుమార్తెలకు సమాన వారసత్వ హక్కుల కోసం వాదించారు మరియు %ూ+దీూ×ూ% సమాజం యొక్క హక్కులను సమర్ధించారు. ఈ మహానుభావులు న్యాయవ్యవస్థలో మహిళల పాత్రను పెంపొందించేందుకు మార్గదర్శకులవడమే గాకుండా, న్యాయవ్యవస్థలో పని చేయాలనుకునే వాళ్ళకి ఆదర్శంగా నిలిచారు.

మహిళా న్యాయమూర్తులు ఎదుర్కొంటున్న సవాళ్లు నేటికీ న్యాయవ్యవస్థలో మహిళల పురోగతికి కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నా వాటిని ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు పోతున్నారు. న్యాయవ్యవస్థలో ముఖ్యంగా మహిళలు ఎదుర్కొనేవి లింగ వివక్ష, సామాజిక అడ్డంకులు, సుప్రీం కోర్టులు మరియు రాజ్యాంగ న్యాయస్థానాల్లో మహిళలకు తక్కువ ప్రాతినిధ్యం ఇవ్వడం, ఉద్యోగ అవకాశాల్లో అసమానతలు, అధిక భద్రతా సమస్యలు, ప్రతిభ గురించి చిన్నచూపు, మరియు వేధింపులు. సుప్రీం కోర్టులు మరియు రాజ్యాంగ న్యాయస్థానాల్లో మహిళా న్యాయమూర్తుల సంఖ్య ఇంకా తక్కువగానే ఉంది. కాబట్టి, ఇంకా ఎక్కువ మహిళలు న్యాయవ్యవస్థలోకి రావడానికి మద్దతు తెలపాల్సిన అవసరం ఉంది.

ప్రస్తుతం, భారత అత్యున్నత న్యాయస్థానంలో 32 మంది న్యాయమూర్తులు ఉంటే అందులో ఇద్దరు మాత్రమే మహిళా న్యాయమూర్తులు ఉన్నారు. కాబట్టి, మహిళలు ఇంకాస్త ముందుకు వచ్చి న్యాయ విద్యను అభ్యసించాలి. న్యాయవ్యవస్థలో పురుషులతో సమానంగా పోటీ పడాలి. ఉన్నత మరియు అత్యున్నత న్యాయస్థానాలలో గొప్ప తీర్పులు ఇచ్చే స్థాయికి వెళ్ళాలి. మహిళా ప్రాతినిధ్యంలో ఎన్నో గుర్తుండి పోయే తీర్పులు వెలువడ్డాయి. ఆ తీర్పుల వల్ల కొత్త చట్టాలు కూడా వచ్చాయి. కొన్ని కీలక సమస్యలకు అవి ఆదర్శంగా నిలిచాయి. అంతర్జాతీయ మహిళా న్యాయమూర్తుల దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా న్యాయవ్యవస్థలో సమానత్వాన్ని ఉందని గుర్తు చెయ్యడానికి, దాన్ని స్థిర పరచడానికి ఒక మంచి అవకాశం. మహిళా న్యాయమూర్తుల శక్తిని, కృషిని, విజయాలను గౌరవించాలి. అది వారికి ప్రోత్సాహకంగా అనిపించి ఇంకాస్త చురుగ్గా పని చేస్తారు. సమానత్వం, న్యాయం, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు మహిళలకు మరింత అవకాశాలు కల్పించాలి. అపుడే ప్రజాస్వామ్యం గాడిన పడుతుంది. సమానత్వాన్ని సరిగా అమలు పరచడానికి సాధ్యం అవుతుంది.



**రామ్ సంకుల – రీసెర్చ్ అనలిస్ట్**
**సెల్: 9603939033**

# వైభవంగా శ్రీ కోదండ రామ విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం





**ఎర్రుపాలెం,నవభూమి మార్చి9:** మండల పరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండరామ స్వామి విగ్రహ ప్రతిష్ట,ధ్వజస్తంభ,యంత్ర శిఖర ప్రతిష్ట, ముత్యాలమ్మ,బొడ్రాయి(నాభిశిల) ప్రతిష్టా కార్యక్రమాలను ఆదివారం అత్యంత వైభవంగా గ్రామస్తులు,ఆలయ భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతనంగా నిర్మించిన ఆలయం వద్ద ఏర్పాటు చేసిన యాగశాలలో ప్రాతః కాల పూజలు,పుణ్యాహ వచనం,గర్తన్యాసము, రత్న వ్యాసము,దాతు వ్యాసము,బీజ వాసము,తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు.ఉదయం 10.15 నిమిషములకు శ్రీ కోదండరామ స్వామి విగ్రహ ప్రతిష్ట,ధ్వజస్తంభ, యంత్ర,శిఖర ప్రతిష్ట కార్యక్రమాలు అనంతరం 11:47 నిమిషాలకు శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహం,బొడ్రాయి (నాభి శిల) ప్రతిష్టా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.శ్రీ కోదండ రామస్వామి, ముత్యాలమ్మ తల్లి విగ్రహాలతో గ్రామంలో ఊరేగింపుగా గ్రామ సేవ నిర్వహించారు.శ్రీ కోదండరామ స్వామి విగ్రహ ప్రతిష్ట,ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్టలకు గ్రామంలోని ప్రతి ఇంటి నుండి మహిళలు జలబిందెలు తీసుకొని వచ్చి విగ్రహాలకు జలాభిషేకం చేశారు. మహిళలు పసుపు,కుంకుమ,పూలు, పండ్లు సమర్పించారు.నైవేద్యం పెట్టి కొబ్బరికాయలు కొట్టారు.గ్రామంలో ఆడపడుచుల,బంధుమిత్రుల రాకతో సందడి నెలకొంది.వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,వారి బంధుమిత్రులు, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాగప్రతిష్ట ఆలయ మహోత్సవ కార్యక్రమం



**వికారాబాద్ జిల్లా మార్చ్ 9(నవభూమి) ప్రతినిధి-** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్నేపల్లిలో తోట్ల ఎల్లమ్మ తల్లి సహిత పరశురామ నాగప్రతిష్ట ఆలయ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అమ్మవారి కరుణాకటాక్షాలు,సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో ప్రజలలు ఎల్లవేళలో బాగుండాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గౌ. శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్, మాట్లాడారు. ఈ పూజలో భాగంగా వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ శ్రీ. అర్థ సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చిగుర్లపల్లి మంజుల రమేష్, మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఎల్లా కొండ పార్వతీ పరమేశ్వరుల కల్యాణ వైభోగం

### ఆలయ కమిటీ ధర్మకర్త పట్లోళ్ల భరత్ రెడ్డి



**వికారాబాద్ మార్చి9 (నవభూమి) ప్రతినిధి-** వికారాబాద్ జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం ఎల్లకొండ గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు,ఆలయ కమిటీ ధర్మకర్త పట్లోళ్ల భరత్ రెడ్డి మాజీ సర్పంచ్ రావు గారి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభు లింగం పూజారి సమాజంలో శనివారం వైభవంగా నిర్వహించారు,ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు కళ్యాణ మహోత్సవం ముగిసిన వెంటనే దేవత మూర్తులను గర్భగుడిలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ధర్మకర్త పట్లోళ్ల భరత్ రెడ్డి మాజీ సర్పంచ్ రావు గారి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం ఉచిత వైద్య శిబిరం త్రాగునీటి వసతి వంటి సదుపాయాలు కల్పించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల కూడా చర్యలు తీసుకున్నారు,ఎల్లా కొండ పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం గొట్టం వైభవంగా ముగిసింది.

## వీధి నాటకాలు చరిత్రను నేర్పిస్తాయి

**పరిగి, మార్చి 9 (నవభూమి)** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి పెద్ద తండాలో భక్త సిరియాల వీధి నాటకం మూడు రాత్రులుగా ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా భక్త సిరియాల వీధి నాటకం శనివారం చివరి రోజు కావడంతో నాటకంలో పాత్రధారులను ,కళాకారులను కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్ రెడ్డి, రవి నాయక్ సన్మానించారు. అనంతరం వారిని పాత్రధారులు శాలువాలతో సన్మానించారు. వారు మాట్లాడుతూ వీధి నాటకాలు ప్రాచీన కలలను గుర్తు చేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పెంటయ్య, బోయ సాయిలు, వెంకటయ్య శంకర్ నాయక్, రవి పాల్గొన్నారు



# ఆ రోజులే బాగున్నాయి!

- పూర్వ విద్యార్థి - ప్రస్తుత గురువు రామారావు
- ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**బూర్గంపాడు మార్చి 9 నవభూమి:** బూర్గంపాడు మండలం అంజనాపురం(విజయపురం) ప్రైమరీ పాఠశాల నందు 1995 -96 ఏడో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆనాటి గురువులను పూర్వ విద్యార్థులు ఆహ్వానించి సత్కరించి వారి నుండి ఆశీస్సులను పొందుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాటి పూర్వ విద్యార్థి, నేటి గురువు రామారావు మాట్లాడుతూ ఆనాటి గురువులు చెప్పిన విద్యను గుర్తు చేస్తూ తమ పేదరికం పరిస్థితులు వారి పడ్డ బాధలు గురువు నేర్పిన సూక్తులు సూచనలు వారి భవిష్యత్తు తరానికి ఎంతో ఉపయోగపడ్డాయని, గురువులంటే కొవ్వొత్తి లాంటివారని, వారు కరిగిపోతూ వెలుగునిచ్చేవారని, వారిని చూసి తాను కూడా ఉపాధ్యాయుడు అవ్వాలని అతి చిన్న వయసులోనే తాను ఉపాధ్యాయ వృత్తిని సంపాదించానని అనేకులకు మంచి మార్గంలోనికి వారు ఎంచుకున్న రంగంలోనికి వెళ్ళటానికి ఒక ఉపాధ్యాయునిగా తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తానని ఈ సందర్భంగా మాట్లాడటం జరిగింది. లకావత్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమకు విద్యను అందించిన గురువులకు పాదాభివందనములు తెలియజేశారు. ఉన్నతమైన చదువు చదవడానికి మొదటి పునాది మొదటి తరగతి నుండి ఏడో తరగతి వరకు అనే అటువంటి విద్యను అందించిన గురువులను గౌరవించి చిన్ననాటి జ్ఞాపకాలను తెలియజేస్తూ చాలా పేదరికం నుండి వచ్చిన మేము ఇటువంటి ఉన్నతమైన స్థాయిలోకి ఉండటానికి గల కారణం గురువులేనని తల్లిదండ్రులు చదువుకోలేదని చదువు లేని వారు తమకు సరిగా పేర్లు కూడా పెట్టలేదని మా పేరులు, పుట్టినరోజులను మంచిగా లేవని గురువులు మా పేర్లను మార్చి మంచి పేరుతో పాటు మంచి భవిష్యత్తును అందించారని దిశా, ఆత్మ కమిటీలో పనిచేసిన అనుభవాన్ని తెలియజేస్తూ ప్రస్తుతం విజిలెన్స్ జిల్లా కమిటీ మెంబర్ గా ఉన్నానని ఇటువంటి గురువులను మరలా కలుసుకోవడం వారిని సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నానని మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా ఆనంద రావు కుమార్తె మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని తాను ఎంతో కష్టపడి కలెక్టర్ చదివి ఎన్ని కష్టాలు వచ్చినా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కలెక్టర్ అవ్వాలని అనేక పేదలకు సహాయం చేయాలని నా తల్లిదండ్రులకు మంచి పేరు తెస్తానని నేను వారికి ఇచ్చే బహుమానం ఇదేనని తెలియజేసింది ఉదయం 9 గంటలకు మొదలైన ఈ కార్యక్రమం సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది. చిన్ననాటి వారి జ్ఞాపకాలను వారు వాడిన ఆటలు కుటుంబ సమేతంగా గుర్తు చేసుకుంటూ మరలా ఆటలు ఆడుతూ ఆనందంగా గడపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురువులు యస్ కె యాకుబ్, నరసింహారావు, సత్యనారాయణ, భారతి, యువతి, శైలజ, ఉదయభాస్కర్, పూర్వ విద్యార్థులు రామారావు, రాజగోపాల్, కరీం, కిషన్, శంకర్, ఆనందరావు, రవి, అప్పారావు, రమేష్, వెంకమ్మ భాగమ్మ, శ్రీనివాసరావు, హరిచంద్ర ప్రసాద్, రాంబాబు, కళ్యాణి రాధా అతితరులు పాల్గొన్నారు

## ఘనంగా నవత స్కూల్ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు

- ఆట పాటలతో, కేరింతలతో ఆనంద భరితంగా సాగిన ఆత్మీయ సమ్మేళనం
- తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించిన విద్యార్థులు







**పాల్వంచ మార్చి 9 నవభూమి ప్రతినిధి:** పట్టణ పరిధి లోని నవత పబ్లిక్ స్కూల్ లోవారిని 2000 - 21విద్యా సంవత్సరం లో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం కె ఎస్ పి రోడ్ లోని వాసవి ఫంక్షన్ హాల్ లో సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సుమారు పాతిక సంవత్సరాల తరువాత వారు ఒకరినొకరు కలుసుకోవటం తో ఆప్యాయంగా, అనురాగంగా పాలకరించుకున్నారు. తొలుత కుశల ప్రశ్నలు వేసుకున్న వారు అనంతరం చిన్నానాటి జ్ఞపకాలను నెమరు వేసుకున్నారు. పాఠశాల వ్యవస్థపాకులు డాక్టర్ టి వి రామ్ కు, వారి సోదరుడు ప్రభుకుమార్ లతో పాటు పాఠశాలలో పని చేసి మృతి చెందిన పలువురు ఉపాధ్యాయులకు సమావేశం ఘనంగా నివాళు లర్పించింది. అనంతరం విద్యార్థులు వారి, వారిని స్వీయ పరిచయం చేసుకున్నారు. ఆ తరువాత చిన్ననాడు తమకు విద్యబుద్దులు నేర్పించిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించి, మెమంటోలు అందచేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాతిక సంవత్సరాల తరువాత సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించటం సంతోషాన్ని కలిగించిందన్నారు. చిన్ననాడు తాము నేర్పిన విద్యా బుద్ధులతో విద్యార్థులు తమ తమ జీవితాలలో స్థిరపడటం ఆనందం కలిగించిందన్నారు. తమ పిల్లలకు కూడ మంచి విద్యా బుద్దులు నేర్పించాలని అభిలాషించారు. గురువు బగవంతుని కంటే గొప్పవాడ ని కబీర్ దాస్ తన దోహ ల ద్వారా తెలుపటం జరిగిందన్నారు. గురువులను గౌరవించటం సంప్రదాయంగా వస్తుందన్నారు. రుచి కరమైన భోజనాల అనంతరం విద్యార్థులు, తమ గురువులతో కలిసి నృత్యాలు చేసుకుంటూ, ఆడి, పాడారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు బండి జానకి రాములు, జి ఎస్ కుమార్, ఎం డి జైనుల్లా బుద్దీన్, రఘురామ్, కిన్నెరసాని శ్రీను, అంజలి, ఆంధ్రావాణి, డి కె మణి, రజని భాస్కర్, డి రాజేశ్వరి, ఆయాలు భారతి, లక్ష్మి లతో పాటు విద్యార్థులు బండి నాగవాసు, రూపేష్, శివశంకర్, రాజేష్, స్వామి, నజీర్, మణికంఠ, సౌజన్య, శ్రీలత, రాధికా, స్వప్న, సతీష్తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి కాసాని పోరాటాల స్మరణతోఎరుపెక్కిన సుజాత నగర్

**కొత్తగూడెం మార్చి 9 నవభూమి ప్రతినిధి:** సిపిఎం రాష్ట్ర నాయకులు సుజాతనగర్ మాజీ సర్పంచ్ స్వర్గీయ కాసాని ఐలయ్య సంస్మరణ సభ సందర్భంగా కాసాని ఐలయ్య పోరాటాల నామస్మరణతో సుజాతనగర్ ఎరుపెక్కింది. వేలాదిమంది సిపిఎం కార్యకర్తలు ప్రజలు ఎర్రజెండాలు చేతబట్టి జోహార్ కామ్రేడ్ కాసాని అంటూ నినదించారు. సిపిఎం రాష్ట్ర నాయకుడైన కాసాని ఐలయ్య జనవరి 25వ తేదీన మరణించారు. సంస్మరణ సభ కార్యక్రమాన్ని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుజాతనగర్ లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం సుజాతనగర్ ప్రధాన రహదారి హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద నుండి సుజాతనగర్ హై స్కూల్ వరకు భారీ ర్యాలీ, రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు నిర్వహించారు. ఐలయ్య జీవించిన 75 సంవత్సరాలకు గుర్తుగా ఎర్ర చొక్కాలు ధరించిన 75 మంది యువ కార్యకర్తలు ఎర్రజెండాలు చేతబట్టి ప్రదర్శన అగ్రభాగంలో నడిచారు. దారి పొడవునా జోహార్ కామ్రేడ్ కాసాని, వర్గ పోరాటాలు వర్ధిల్లాలి, కాసాని ఆశయాలు సాధిస్తాం, కూలిపోరాటాల యోధుడకు కన్నీటి నివాళి రైతాంగ ఉద్యమ నాయకుడికి జోహార్లు అంటూ నినదించారు. సుజాతనగర్ ప్రాంత అభివృద్ధి కోసం ఐలయ్య చేసిన పోరాటాలు, తాను సర్పంచ్ గా ఉమ్మడి సుజాతనగర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి చేసిన పనులు, నీతివంతమైన ప్రజా పాలన అన్నింటిని సుజాతనగర్ ప్రజలు గుర్తు చేసుకున్నారు. ఐలయ్య సంస్మరణ సభ ర్యాలీ జరిగిన దారి పొడవున ప్రజలు, సుజాతనగర్ వ్యాపారులు వారి ఇండ్లమందు దుకాణాల ముందు నిలబడి ఐలయ్యకు వినమ్రపూర్వకంగా నివాళులర్పించారు. ప్రజల మనిషిగా కూలీ ,భూమి పోరాటాలకు నాయకత్వం వహించిన కాసాని ఐలయ్య సిపిఎం నాయకత్వంలో ఆయన సాధించిన విజయాలను సంస్మరణ సభ సందర్భంగా మండల కేంద్ర ప్రజలు గుర్తు చేసుకున్నారు. సుజాతనగర్ అభివృద్ధి కోసం, ఏనుకూరు నుండి పాల్వంచ వరకు అనేక ఇండ్ల స్థలాల పోరాటాలకు సిపిఎం ఆధ్వర్యంలో కాసాని ఐలయ్య నాయకత్వం వహించారు.

ఆ పోరాటాల సందర్భంగా ఇంటి స్థలాలు పొందిన పేదలు సిపిఎం పోరాటాన్ని, ఆ పోరాటానికి నాయకత్వం వహించిన ఐలయ్యను గుర్తు చేసుకున్నారు. సంస్కరణ సభ ర్యాలీ అగ్రభాగంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, కే బ్రహ్మాచారి, అన్నవరపు సత్యనారాయణ, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్, పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్, జిల్లా కమిటీ సభ్యులకు ధర్మ కాసాని, భూక్య రమేష్ దొడ్డ రవి, ముదిగొండ రాంబాబు చిరంజీవి ఐలయ్య కుటుంబ సభ్యులు లెనిన్, జ్యోతి, పావని తదితరులు ప్రదర్శన అగ్రభాగంలో నడిచారు. కాసాని ఐలయ్య, మహిళా ఉద్యమ నేత సుజాతనగర్ మాజీ సర్పంచ్ కాసాని లక్ష్మి విగ్రహాలను సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం ఆవిష్కరించారు. అనంతరం కాసాని ఐలయ్య కాసాని లక్ష్మీ విగ్రహాలకు పూలమాలలు వేసి తమ్మినేని నివాళు లర్పించారు. విగ్రహాల దగ్గర ఏర్పాటుచేసిన సిపిఎం జెండాను సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఆవిష్కరించారు.

**ఉత్తమ ప్రజా నాయకుడు ఐలయ్య మా బంధం విడదీయరానిది**
**కాసాని ఐలయ్య సంస్మరణ సభలో**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

అమరజీవి కాసాని ఐలయ్య ఉత్తమ కమ్యూనిస్టు, ఉత్తమ ప్రజా నాయకుడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఐలయ్య చిత్రపటానికి పూలమాలవేసి కూనంనేని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాసాని ఐలయ్య నిరంతరం కృషి చేశారని,మాస్ లీడర్ గా ప్రజల తరఫున పోరాడే నిజమైన నాయకుడిగా కాసాని ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారన్నారు. సిపిఎం సిపిఐ మధ్య భిన్నమైన అభిప్రాయాలు ఉన్నప్పటికీ ప్రజా సమస్యల విషయంలో కాసాని ఐలయ్య ఎప్పుడు రాజీ పడలేదని గుర్తు చేశారు. వామపక్ష ఐక్యత కృషి చేశారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా నన్ను గెలిపించడం కోసం తీవ్ర అనారోగ్యంతో ఉండి కూడా ఒకవైపు చేతికి సెలైన్ బాటిల్ ఎక్కుతుంటే మరోవైపు ఎన్నికల ప్రచారంలో పాల్గొని సిపిఐ గెలుపు కోసం వామపక్ష ఐక్యత కోసం సిపిఎం నాయకుడిగా కాసాని ఐలయ్య చేసిన కృషి మరవలేనితోని పేర్కొన్నారు. మరణించడానికి ఒక్కరోజు ముందు వరకు కూడా సుజాతనగర్ పాత పంచాయతీలోని పరిస్థితి ఏడు పంచాయతీలు కార్పొరేషన్ లో కలపొద్దని ఉద్యమం చేస్తూ ప్రజల మధ్యలోనే గడిపాడని గుర్తు చేశారు. శ్రామిక ప్రజల విముక్తి కోసం కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని నమ్మి కడవరకు అదే బాటలో పయనించిన ఆదర్శ నాయకుడిగా ఐలయ్య జీవితం నేటి కమ్యూనిస్టు కార్యకర్తలందరికీ ఆదర్శప్రాయంగా ఉంటుందని పేర్కొన్నారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి షా బీర్ భాష మాట్లాడుతూ కాసాని ఐలయ్య పోరాట స్ఫూర్తితో సిపిఎం సిపిఐ కలిసి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పోరాటాలు నిర్వహించాలని, వామపక్ష ఐక్యతను బలోపేతం చేయాలని అదే కాసాని అయిలయ్యకు నివాళి అని పేర్కొన్నారు.

**కాసాని పోరాట చరిత్రను చాటి చెప్పే ఫోటో ఎగ్జిబిషన్**

ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించిన సిపిఎం రాష్ట్ర సీనియర్ నేత రాజారావు





అమరజీవి కాసాని ఐలయ్య సిపిఎం ప్రజా ఉద్యమంలో ప్రవేశించిన నాటి నుండి తాను మరణించినంతవరకు సుమారు 50 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో కాసాని ఐలయ్య కాసాని లక్ష్మి పాల్గొన్న పోరాటాలను వారి నాయకత్వంలో సాగిన ఉద్యమాలను నాటి పోరాటాల చరిత్రను గుర్తు చేసే విధంగా సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాసాని పోరాటాల చరిత్ర ఫోటో ఎగ్జిబిషన్ ను సిపిఎం రాష్ట్ర సీనియర్ నేత కొత్తగూడెం కేంద్రంగా అమరజీవి కాసాని ఐలయ్యను నాయకుడిగా తీర్చిదిద్దటంలో కృషిచేసిన పి రాజారావు ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించారు. యువకుడిగా ప్రజా ఉద్యమాల్లో ప్రవేశించిన కాసాని ఐలయ్య, లక్ష్మి దంపతులిద్దరూ ఒకే ఆశయం కోసం తుది శ్వాస వరకు పనిచేశారు. 50 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో వారు చేసిన పోరాటాలు సాధించిన విజయాలు పడిన కష్టాలు నిర్బంధాలను తెలియచెప్పే విధంగా వెయ్యికి పైగా ఫోటోలతోటి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నది.

**ఆదర్శ కమ్యూనిస్టు ఐలయ్య: తమ్మినేని వీరభద్రం**

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు కాసాని ఐలయ్య ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం కొనియాడారు. అమరజీవి ఐలయ్య సంస్మరణ సభ సిపిఎం మండల కార్యదర్శి ఈర్ల రమేష్ అధ్యక్షతన సుజాతనగర్ గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ మంచి కమ్యూనిస్టు ఎలా ఉంటాడు అంటే కాసాని ఐలయ్యలాగా ఉంటాడని చెప్పుకోవచ్చన్నారు. కొత్తగూడెం ప్రాంతంలో ఉద్యమాన్ని నిర్మించడంలో కాసాని ఐలయ్య అనేక రకాల ఆటుపోట్లను, నిర్బంధాలను ఎదుర్కొని ముందుకు సాగాడని పేర్కొన్నారు. నేడు దేశంలో మితవాద మతోన్మాద రాజకీయాలు ఆధిపత్యం లో ఉన్నాయని ప్రజల ఐక్యతను విచ్ఛిన్నంచే యటంకోసం కోసం బిజెపి మతాన్ని పావులాగా వాడుకుంటుందని పేర్కొన్నారు. మతానికి సిపిఎం పార్టీ వ్యతిరేకం కాదని మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనే మతోన్మాద చర్యలకు మాత్రమే సిపిఎం వ్యతిరేకమని తమ్మినేని పేర్కొన్నారు. కాసాని ఐలయ్య ఆశయాలను సాధించటం అంటే సామ్యవాద సమాజాన్ని తీసుకురావడం కోసం బలమైన వర్గ పోరాటాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాసాని ఐలయ్య జీవించినంత కాలం ప్రజల్లో కలిసిపోయారని అదే పద్ధతుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల మధ్యకు వెళ్లి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కాసాని ఐలయ్య సిపిఎం నాయకుడిగా మాత్రమే కాక ప్రజల నాయకుడిగా ప్రజల నుండి గుర్తింపు పొందాడని తెలిపారు. నేడు కమ్యూనిస్టు ఉద్యమం అనేక ఆటంకాలు ఎదుర్కొంటుందని ఈ ఆటంకాలు అన్నిటిని అధికమించి ముందుకు పోయే అవకాశాలు వేగంగా వస్తున్నాయని వాటన్నింటినీ అందిపుచ్చుకొని సిపిఎం అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పెట్టుబడిదారీ విధానాలు, మతోన్మాద సిద్ధాంతం కలిసి ప్రజలపై ఆర్థిక భారాలు వేస్తున్నాయని ఫలితంగా ప్రజల మధ్య ఆర్థిక, సామాజిక అసమానతలు నానాటికి తీవ్రమవుతున్నాయని వీటన్నిటినీ ప్రతిఘటిస్తూ బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించడం ద్వారా కాసాని ఐలయ్య ఆశయ సాధనకు పార్టీ శ్రేణులు యావత్తు కృషి చేయాలని తమ్మినేని పిలుపునిచ్చారు.

కాసాని స్ఫూర్తితో లౌకిక రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమాలు చేస్తాం సంస్మరణ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కాసాని ఐలయ్య పోరాటాల స్ఫూర్తితో లౌకిక రాజ్యాంగ పరిరక్షణ కోసం మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పేర్కొన్నారు. కాసాని ఐలయ్య సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత







దళితులు, ఆదివాసీలు, మహిళలు బలహీన వర్గాలపై దాడులు తీవ్రంగా సాగుతున్నాయని ఈ దాడులను ప్రతికటిస్తూ సామాజిక న్యాయం పరిరక్షణ కోసం సిపిఎం అభ్యుదయ శక్తులన్నింటినీ ఐక్యం చేయడం కోసం కృషి చేస్తుందని జాన్ వెస్లీ తెలిపారు. కాసాని ఐలయ్య జీవితకాలం శ్రామిక వర్గం యొక్క అభ్యున్నతి కోసం, అట్టడుగు ప్రజల యొక్క అభివృద్ధి కోసం పనిచేశారని ఆయన బాటలోనే సిపిఎం ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై గ్రామ గ్రామాన పోరాటాలను నిర్మించడానికి కృషి చేస్తుందని తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పట్ల ,పేదల సంక్షేమం పట్ల తీవ్రమైన వివక్షతను ప్రదర్శిస్తుందని విమర్శించారు. కార్పొరేట్ల సేవలో తరిస్తున్న బిజెపి విధానాలను అడ్డుకోవడంలో రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ విఫలం చెందుతున్నాయని విమర్శించారు. బిజెపి విధానాలు ప్రజల మధ్య తెచ్చే చీలికలను ఎదుర్కోవటం కోసం సిపిఎం పార్టీ విశాలమైన ప్రజా ఐక్య పోరాటాలను నిర్మించడం కోసం గట్టి ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ లు పరస్పరం బిజెపికి మీరు లొంగి పోయారంటే మీరు లొంగిపోయారంటూ నిందించుకుంటూ కాలం వెళ్ళదీస్తున్నాయి తప్ప రాష్ట్ర ప్రజలకు బిజెపి చేస్తున్న నష్టాన్ని ఎదుర్కోవటం లేదనిఅన్నారు. బిజెపి విధానాలతోటి కాంగ్రెస్, బిఆర్ యస్ రాజీ పడుతున్నాయని విమర్శించారు. రాజ్యాంగం మీద, రాజ్యాంగం ప్రసాదించిన పౌర హక్కుల మీద దాడి జరుగుతుంటే కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నాయని వెస్లీ విమర్శించారు. ప్రజల ఆహారపు అలవాట్లు పైన, వస్త్రధారణ పైన, భాష పైన బిజెపి తన ఆధిపత్య భావజాలాన్ని రుద్దటానికి ప్రయత్నం చేస్తుందని వీటన్నిటిని ప్రతిఘటిస్తూ ప్రజల నిజమైన సమస్యలను వెలుగులోకి తెచ్చి వాటి పరిష్కారం కోసం సిపిఎం పోరాడుతుందని తెలిపారు. అట్టడుగు ప్రజల హక్కుల కోసం సమరశీల ఉద్యమాలు నిర్మించడం ద్వారా కాసాని ఐలయ్యకు నివాళులు అర్పించాలని పార్టీ శ్రేణులకు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. సుజాతనగర్ మాజీ సర్పంచ్ అమరజీవి కాసాని ఐలయ్య సంస్మరణ సభలో వివిధ పార్టీల నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ కాసాని ఐలయ్య ప్రజల మనిషి అని కొనియాడారు నీతివంతమైన రాజకీయాలకు నిలువెత్తు సాక్ష్యంగా ఐలయ్య ఉన్నారని పేర్కొన్నారు సిపిఎం నాయకుడిగా సుజాతనగర్ అభివృద్ధి కోసం సర్పంచ్ గా ఎనలేని కృషి చేశారని కొనియాడారు కష్టాల్లో ఉన్న ప్రజలకు అన్నివేళలా అండగా నిలబడిన మాస్ లీడర్ ఐలయ్యాన్ని కొనియాడారు. ఈ సభలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కోనేరు చిన్ని, సుజాతనగర్ సొసైటీ అధ్యక్షులు మండే హీరో హనుమంతరావు,టీజేఏసీ నాయకులు మల్లెల రామనాథం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు అవునూరి మధు, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు కందగట్ల సురేందర్,డీసీఎంఎస్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు బరపటి వాసుదేవరావు, సుజాతనగర్ టిఆర్ఎస్ నాయకులు లావుడియా సత్యనారాయణ, సిపిఐ సుజాతనగర్ మండల కార్యదర్శి భూక్య దస్రు, తదితర నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

# గొప్ప దార్శనికుడు కెఎస్ రామారావు

- ఇంటర్ విద్య జేఏసి చైర్మన్ డాక్టర్ మధు సూధన్ రెడ్డి
- ఘనంగా ప్రిన్సిపాల్ రామారావు ఉద్యోగ విరమణ
- 85 ఏళ్ళ వృద్ధ తల్లి సమక్షంలో కుమారుడికి సన్మానం - తల్లికి ఆనందం
- తల్లి ని ఘనంగా గౌరవించిన రామారావు, కుటుంబ సభ్యులు
- మనలోని మనిషి అభినందన సంచిక ఆవిష్కరణ
- ఒక ప్రిన్సిపాల్ పదవీ విరమణకు వేల మంది హాజరు కావడం విశేషం







**ఖమ్మం మార్చి 9 నవభూమి ప్రతినిధి:** నిబద్ధత కలిగిన ఉద్యోగిగా, దార్శినికుడైన సంఘ నాయకుడిగా ప్రభుత్వ జూనియర్ కళాశాల నయాబజార్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ కె.ఎస్. రామారావు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేకత సంతరించుకున్న ఆదర్శనీయుడని ఇంటర్ విద్య జేఏసి చైర్మన్ డాక్టర్ మధు సూధన్ రెడ్డి అన్నారు. ఇటీవల పదవీ విరమణ పొందిన కె. ఎస్. రామారావుకు శనివారం ఖమ్మం పార్క్ కన్వెషన్ హాల్లో ఇంటర్ విద్య జేఏసి ఖమ్మం- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఆధ్వర్యంలో మనలో మనిషి ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న మధు సూదన్ రెడ్డి కె.ఎస్ రామారావు వ్యక్తిత్వాన్ని కొనియాడారు. మూడు దశాబ్దాలుగా ఇంటర్ విద్యను బలోపేతం చేయడంలో రామారావు కీలక పాత్రను పోషించారని అన్నారు. మరో ముఖ్య అతిధిగా పాల్గొన్న తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇంటర్ విద్యను, జూనియర్ లెక్చరర్ల సంఘాన్ని వినూత్నంగా తీర్చిదిద్దడంలో కె ఎస్ రామారావు అమూల్యమైన సేవలనందించారని ప్రశంసించారు. రాష్ట్ర పిన్సిపాల్స్ సంఘ పటిష్టతలో సూచనలు, సలహాలు అందించిన దార్శనికుడిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జి.సి.పి.ఏ రాష్ట్ర అధ్యక్షులు కళింగ కృష్ణకుమార్, ఖమ్మం డి.ఐ. ఈ.ఓ కె.రవిబాబు ముఖ్య అతిధులుగా, విశిష్ట అతిధులుగా బలరాం జాదవ్, కె.రవీందర్ రెడ్డి, కె. సురేందర్ రెడ్డి, ఇ.శ్రీనివాపరెడ్డి, ఆర్. మాధవ రావు, కె.రజిత, ఎం.వి గోనారెడ్డి, అంజన్ గౌడ్,
ఎం. నర్సిరెడ్డి, పద్మావతి, కె. లక్ష్మణరావు పాల్గొన్నారు. సభాధ్యక్షులుగా ముదిగొండ కళాశాల పిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్ వ్యవరించారు. అనంతరం రామారావు దంపతులను ఘనంగా ఘనంగా సన్మానించారు. వారి సన్మానానికి ముందు రామారావు 85 సంవత్సరాల తన తల్లి రంగనాయకమ్మ ను తన కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి పిన్సిపాల్స్, అధ్యాపకులు, వివిధ అనుబంధ సంస్థల బాధ్యులు, కారేపల్లి లోని ప్రముఖ పెద్దలు, ఖమ్మం రామ్ రాజ్ కాటన్ షో రూం యజమాని మోరిశెట్టి శంకర్ నారాయణ, రిటైర్డ్ ఇంగ్లీష్ లెక్చరర్, ఖమ్మం లో ప్రముఖ కాకతీయ కిడ్నీ సెంటర్, సన్ రైజ్ చిన్న పిల్లల వైద్య శాలల అధినేత యాలముడి కృష్ణయ్య, న్యూ ఇరా విద్యా సంస్థల అధినేత, ట్రస్మా రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఐవి రమణారావు, నవభూమి దినపత్రిక స్టేట్ బ్యూరో చీఫ్ తుమ్మలపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనలోని మనిషి కెఎస్ రామారావు అభినందన సంచిక పుస్తకాన్ని ఆవిష్కరించారు.









## చైతన్య స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో
# నిత్యావసర వస్తువుల పంపిణీ

- యువకులు సేవ వైపు మొగ్గుచూపడం గొప్ప విషయం
- మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి

**రామగిరి మార్చి 09 నవభూమి:** అర్జీ-3 ఏరియాలో ని ఓసిపి-2 లో డ్రిల్ ఆపరేటర్ గా పనిచేస్తున్న బొడ్డు వినయ్ కుమార్ సతీమణి ప్రణతి జన్మదినాన్ని పురస్కరించుకొని కల్వచర్ల గ్రామం గణేష్ నగర్ లో నివాసం ఉంటున్న ఒక నిరుపేద మహిళకు ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ యువకులు తమ ఇంట్లో జరిగే శుభకార్యాలకు హంగు ఆర్భాటాలకు పోకుండా, సేవా కార్యక్రమాల వైపు ఆలోచించడం చాలా గొప్ప విషయమని చైతన్య స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా బొడ్డు వినయ్ కుమార్ ఆధ్వర్యంలో గతంలో అనేక రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని, ఆదివారం వారి శ్రీమతి పుట్టినరోజు సందర్భంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. దీనిని ఆదర్శంగా తీసుకుని మరింత మంది యువత సేవా కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొనాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు



## కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి
# సర్టిఫికెట్లు అందజేత

**రామగిరి మార్చి 09 నవభూమి:** మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగిరి మండలం కల్వచర్ల గ్రామ మహిళలకు గతంలో ఆర్.ఎస్.కె ఆపన్న హస్తం ద్వారా రేండ్ల శారద కుమారస్వామి నాలుగు బ్యాచులుగా మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణను ఇప్పించి వారికి పరీక్షలు నిర్వహించి సోమవారం ఎన్ఎసి ఆధ్వర్యంలో మహిళలకి సర్టిఫికెట్లు మరియు ఒక చిరు బహుమతిని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రేండ్ల శారద కుమారస్వామి మాట్లాడుతూ మహిళలు స్వయం స్వావలంబన దిశగా అడుగులు వేయాలని ఆలోచించి, వారికి ఏ రంగంలో ఆసక్తి ఉందో గమనించి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆర్.ఎస్.కె ఆపన్నహస్తం ద్వారా నేర్చుకున్న మహిళలందరూ నేర్చుకున్న తమ విద్యను ఆచరణలో పెట్టడం తో పాటుగా ఇతరులకి నేర్పించే దిశగా వెళ్లాలని కోరారు. దీనివలన మహిళలకు చిరు ఉపాధి అయిన అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మీ సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేయడానికి ముందు వరసలో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ బోర్డు మెంబర్ కటారి రేవతి రావు, లెన్స్ క్లబ్ మాజీ ప్రెసిడెంట్ కంకటి శ్రీనివాస్ వైద్యులు, రౌతు శివ పటేల్, రేండ్ల మధుసూదన్, బుస జగన్, కొప్పుల రాజమౌళి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

